పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా . ఎన్.టి.ఆర్. జిల్లా . గుంటూరు జిల్లా . పల్నాడు జిల్లా . బాపట్ల జిల్లా

# జంతర్ మంతర్ డిల్లీ నందు నిరసన దీక్ష గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ..కొండి శెట్టి సురేష్ బాబు..






పెన్ పవర్, గుంటూరు, మార్చి, 13. డిల్లీ మార్చి 13 తేదీన శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జంతర్ మంతర్ డిల్లీ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం నిరసన దీక్ష జంతర్ మంతర్ డిల్లీ నందు జరిగినది గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరపటం జరిగింది ఈ కార్యక్రమానికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండి శెట్టి సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి నర్రా సునీత నేతృత్వం నిరసన దీక్ష జంతర్ మంతర్ డిల్లీ నందు జరిగినది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వాల నుంచి తగిన గుర్తింపు, రక్షణ, సంక్షేమం అందడం లేదని ఆవేదన తొ గ్రామీణ వైద్యుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి వైద్యుల ప్రధాన డిమాండ్లు గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను తక్షణం అరికట్టాలి. ఆపి వేసిన పారామెడికల్ శిక్షణను వెంటనే పునః ప్రారంభించాలి.గ్రామీణ వైద్యులకు ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలి. జీవో465ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. ప్రభుత్వ జీవనోపాధి పాలసీని అమలు చేయాలి. అని జంతర్ మంతర్ డిల్లీ నందు నిరసన తెలియ చేసి జంతర్ మంతర్ అధికారుల ద్వారా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జయ ప్రకాష్ నడ్డా కి గ్రామీణ వైద్యుల సమస్య వినతి పత్రం అందజేసిన గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా కొండి శెట్టి సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి నర్రా సునీత జే ఏ సి రాష్ట్ర నాయకులు రామ కృష్ణా యాదవ్ దామోదర్ రమేష్ శ్రీనివాస్ రాధా కృష్ణ కేశవ్ మనోజ్ రాజ్ కుమార్ భార్గవ్ గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కిట్స్ అక్షర్ ఇన్స్టిట్యూట్ నిర్వహిస్తున్న యూత్ ఫెస్ట్ ప్రారంభించిన ప్రత్తిపాటి.

## కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల అభ్యున్నతికి వారి ఉద్యోగ కల్పనలు ఎన్నో అవకాశాలు కల్పిస్తుంది. మాజీమంత్రి ప్రత్తిపాటి.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 13 : చిలకలూరిపేట : గుంటూరు కొండ్రుపాడు లోని కిట్స్ అక్షర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2 రోజుల గాలస్ యూత్ ఫెస్ట్ కు ముఖ్య అతిథిగా మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతోనే ఉన్నత స్థానం సాధించగలుగుతారు అని ప్రత్తిపాటి అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల అభ్యున్నతికి వారి ఉద్యోగ కల్పనలు ఎన్నో అవకాశాలు తెస్తుందని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ఈగల్ టీంలు పెట్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో చేస్తున్నారన్నారు. ఐ.ఏ.ఎస్, ఐపీఎస్, ఐటీ, టెక్నాలజీ రంగాలలో ముందుకు వెళ్లే విధాగం ఉండాలని సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా ఉత్తమం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అకే రవికుమార్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కళాశాల చైర్మన్ సుబ్బారావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కళాశాల డైరెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం సందర్భంగా పేదలకు వస్త్రాల పంపిణీ....ఎమ్మెల్యే గళ్ళా మాధవి




పెన్ పవర్, గుంటూరు, మార్చి, 13. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 22వ డివిజన్‌లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టీడీపీ నాయకులు సయ్యద్ చాంద్ మాతృమూర్తి జ్ఞాపకార్థం నిర్వహించిన పేదలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సహనం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు.

ఈ పవిత్ర నెలలో పేదలను ఆదుకునే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. సయ్యద్ చాంద్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఈ విధంగా పేదలకు సహాయం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశంసించారు...

# వైఎస్ఆర్సిపి కొత్త డ్రామా..తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య...



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 13. వైఎస్ఆర్సిపి కొత్త డ్రామాలుమొన్న ఐఏఎస్ లు రహస్యం గా మీటింగ్ లు పెట్టారంటే ఇల్లాంటివి మొదలు పెట్టారు అని అనుకోవాలా పిల్లల వీడియో ఎవరు తీసి వైరల్ చేసారు పేటీఎం బ్యాచ్ కాదా ఆలోచించు ఆంధ్రుడా స్థానిక ప్రజా ప్రతినిధులు కు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గురుకుల హాస్టల్స్ లో ప్రభుత్వ పథకాల అమలు తీరు పై సరైన పర్యవేక్షణ ఉంటే ఇలాంటి సమస్యలు రావు. అనాడు వైఎస్ఆర్, నిన్న జగన్మోహన్ రెడ్డి అక్రమ పద్ధతుల్లో గ్రూప్ 1 అధికారులు నుండి బంట్రోతు వరకు నియమించాడు, ఔట్ సోర్సింగ్ నియామకాలు అయితే అంతే లేదు. గుడిలో వారే, బడిలో వారే, పంచాయితీ లో వాళ్ళే, కార్పొరేషన్లలో వాళ్ళే, యూనివర్సిటీ లో వాళ్ళే, సచివాలయంలో వాళ్ళే, మంత్రుల కార్యాలయాల్లో వాళ్ళే వాళ్లందరూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం, కూటమి కి చెడ్డ పేరు తెచ్చేలా పని చేస్తారు, చేస్తున్నారు కూడా.వీరి పై నియాత్రణ అవసరం తిరుమల లడ్డు వివాదంలో ఫెయిల్ అయినా వైస్సార్సీపీ ఇప్పుడు బడిలో పెట్టే మధ్యాహ్న భోజనం మీద డ్రామాలు మొదలు పెట్టారు అధికారులు వార్డెన్ లో జాగ్రత్తగా ఉండాలి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అధికార పీఠం కావాలి రాష్ట్రం ఏమైపోయినా పర్వాలేదు ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు, ప్రజల ఆలోచించాలి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య డిమాండ్ చేశారు .తస్మాత్ జాగ్రత్త..

# 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఎంఈఓ రవి కుమార్



పెన్ పవర్ కారంపూడి మార్చి :-- 13 ఈ నెల 16వ తేదీ నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈఓ రవి కుమార్ అన్నారు. శుక్రవారం కారంపూడిలోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలం మొత్తం 654 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్టు తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసేందుకు కారంపూడిలోని మూడు కేంద్రాలు బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, ఎస్టీ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాసేందుకు కేటాయించింది. పరీక్ష రాసే సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు 100 మీటర్ల వరకు పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాలు వద్ద పరీక్షలు మూసే అంతవరకు జిరాక్స్ షాపులు తీసివేయాలని తెలియజేశారు. ఎగ్జామ్స్ సెంటర్ కు వచ్చే ఇన్సులేటర్స్ కు మొబైల్ అనుమతి లేదు అని తెలిపారు. ప్రతి ఎగ్జామ్స్ సెంటర్ వద్ద ఉచితంగా మెడికల్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి డివిజన్‌లోనూ నూరు శాతం ఇంటింటికీ చెత్త సేకరణ జరగాలి...కమిషనర్ కె.మయూర్ అశోక్..



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 13. గుంటూరు నగర పరిశుభ్రతను మెరుగుపరచడం మరియు రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్డబ్ల్యుఎం) ప్రక్రియను మరింత పటిష్టం చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులతో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడంలో క్షేత్రస్థాయి అధికారుల పాత్ర కీలకమని, ప్రతి డివిజన్‌లోనూ నూరు శాతం ఇంటింటికీ చెత్త సేకరణ జరగాలని స్పష్టం చేశారు. ఎక్కడా కూడా చెత్త పేరుకుపోయే గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండటానికి వీలులేదని, అటువంటి ప్రాంతాలను తక్షణమే గుర్తించి శుభ్రం చేయడమే కాకుండా, అక్కడ మొక్కలు నాటి 'గ్రీన్ పాయింట్స్'గా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, వ్యర్థాల పునర్వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్లను తక్షణమే పూర్తిస్థాయిలో ఫంక్షనింగ్ లోకి తీసుకురావాలని ఆదేశించారు. పారిశుధ్య పనులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. చెత్త తరలించే ప్రతి వాహనం సరైన వర్కింగ్ కండిషన్‌లో ఉండాలని, ఎక్కడైనా వాహనాలకు లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది ఉపయోగించే పుష్ కార్ట్స్ రిపేర్లను ఎప్పటికప్పుడు చేపట్టి, పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. వీధి కుక్కలకు ఏబీసిని సోమవారం నుండి చేయాల్సిందేనన్నారు. ఏటుకూరు రోడ్ లోని జిఎంసి యార్డ్ లోని పెండింగ్ పనులను ఈ నెల 20 నాటికి పూర్తీ చేయాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డిఈఈకి స్పష్టం చేశారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మినారాయణ, ఈఈ విష్ణు, డిఈఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 13 : చిలకలూరిపేట: పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో రామాయణ కావ్యాన్ని రచించిన ప్రముఖ కవయిత్రి కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రఫాని, కమిషనర్ శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై, మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మొల్ల సేవలు చిరస్మరణీయం: చైర్మన్ రఫాని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ, తెలుగు సాహిత్య చరిత్రలో కుమ్మరి మొల్ల ప్రస్థానం ఎంతో గొప్పదని కొనియాడారు. సామాన్య కుటుంబంలో పుట్టి, పట్టుదలతో రామాయణాన్ని అత్యంత సరళమైన రీతిలో రచించి అందరికీ అర్థమయ్యేలా చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, సమాజం కోసం ఆమె చేసిన సాహిత్య సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు మాట్లాడుతూ, కవయిత్రి మొల్ల అంకితభావంతో చేసిన కృషి అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,పట్టణ ప్రముఖులు తది తరులు పాల్గొని మొల్ల చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్...జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...



పెన్ పవర్,గుంటూరు, మార్చి 13 : తాడికొండ తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. భూమి మ్యుటేషన్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా, లోపబోయిష్టంగా చేపట్టడం పట్ల విచారణ చేపట్టి తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో సహా ఇద్దరు వీఆర్వోలను సస్పెన్షన్ చేశారు. ఇటువంటి తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సంఘటనతో హెచ్చరించారు. ఇందులో భాగంగా తహసిల్దార్ పి. మెహర్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.హనుమంతరావు, తాడికొండ – 3 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి టి.బ్రహ్మయ్య, తాడికొండ – 4 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి జి.రాంబాబులను సస్పెన్షన్ చేశారు...

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు:మంత్రి నిమ్మల

పోలవరం : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: విదేశీ నిపుణుల సూచనలతో నాణ్యతలో రాజీ లేకుండా గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తికి సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రంవాల్ నిర్మాణం, గ్యాప్–1, గ్యాప్–2, ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యాలయంలో జలవనరులశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వ పాలన నిర్లక్ష్యం వల్ల ధ్వంసమైన డయాఫ్రంవాల్‌ను సరిచేస్తే సరిపోతుందని నిపుణులు చెప్పినా నాణ్యత, ప్రజా భద్రతల విషయంలో రాజీ పడకూడదనే కొత్త డయా ఫ్రంవాల్ నిర్మించామని తెలిపారు. కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం 1,372 మీటర్లకుగాను 1300 మీటర్ల వరకూ పనులు పూర్తయ్యాయని, ఈ నెలాఖరు నాటికి డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. ప్రాజెక్టు ప్రధాన కాలువల అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. 'మా వల్లే మీకు పరిహారం వచ్చిందంటూ' దళారులు, మధ్యవర్తులు నిర్వాసితులను మోసం చేస్తున్నారని, ఇటువంటి వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. మోసాలకు పాల్పడే వారి పట్ల నిర్వాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జలవనరులశాఖ గౌరవ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు అడ్మిన్ అభిషేక్, ఎస్ఐ రామచంద్రరావు మేఘా కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మేలు జాతి దూడలతో పశుపోషణ లాభదాయకం





పెన్ పవర్ కారంపూడి మార్చి:--- 13 కారంపూడి మండలం, వేపకంపల్లి గ్రామంలో శుక్రవారం మేలు జాతి లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు.రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం అమలులో భాగంగా మేలు జాతి లేగదూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కారంపూడి మండల ఇంచార్జ్ పశు వైద్యాదికారి డాక్టర్. డి. దిలీప్, డాక్టర్ వి, శ్రీనివాసరెడ్డి పిడుగురాళ్ల మండలం , డాక్టర్ వెంకటేశ్వర్లు మాచవరం మండలం ,పాల్గొని ప్రదర్శన ప్రారంభించారు.డాక్టర్. డి.దిలీప్ మాట్లాడుతూ పాడిని కేవలం ఒక ఆదాయ వనరుగా చూడటమే కాకుండా లేగదూడాల పోషణను తగు జాగ్రత్తలు పాటిస్తే మంచి పాడిపోషణ సాధ్య పడుతుందని చెప్పారు.గేదె జాతి పశువుల పునరుత్పత్తి చలికాలం అనుకూలమైనది అని వివరించారు.రైతులు, పశువుల్లో ఎద లక్షణాలు గమనించి వేసవి కాలానికి ముందే కృత్రిమ గర్భోత్పత్తి చేయించడం వలన పశుపోషణ మరింత వృద్ధి చెందుతుందని, లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమం లో పాల్గొన్న దూడలకు నట్టల నివారణ మందులు పైపరజైన్ తాపించారు .దూడల యొక్క మరణాల శాతం తగ్గించడం, పెయ్యాదూడలు పుట్టేందుకు గాూ సెమెన్ గురించి తెలిపారు. దూడలలో తెల్ల వీరేచనలు కాకుండా ముందు నుంచే జాగ్రత్త వహించాలని తెలియపరిచారు.ఈ ప్రదర్శన లో 35 మంది రైతులు పాల్గొని 42 దూడలను ప్రదర్శించారు.ప్రదర్శన లో పాల్గొన్న పశుపోషకులకు ప్రోత్సాహక బహుమతులు, మినరల్ మిక్సర్, లివర్ టానిక్ లు అందచేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, కారంపూడి మండల ఎంపీపీ బోల్నేడి కనకదుర్గ శ్రీనివాసరావు, కారంపూడి టీడీపీ పార్టీ అధ్యక్షుడు గొల్ల సురేష్,, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి

## మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో మరియు కుమ్మరి బజార్ లో

## కుమ్మరి బజార్లో మెల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## కుమ్మర బజారు ఇకనుండి ఇది మొల్లమాంబ సెంటర్ ఎమ్మెల్యే అరవింద బాబు







నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి13: కుమ్మరి బజార్లో మెల్లమాంబ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు. ఆతుకూరి మొల్లమాంబ రామాయణాన్ని తెలుగులో అద్భుతంగా రచించిన సుప్రసిద్ధ కవయిత్రి, భక్త శిఖామణి ఆతుకూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గం నుంచి వచ్చి, కేవలం తన ప్రతిభతో, దైవ భక్తితో రామాయణం వంటి కావ్యాన్ని రచించిన మొల్లమాంబ నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా తేటతెలుగులో అందించిన ఆమె కృషి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడే మొల్లమాంబ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి ఆశయాలను గౌరవించుకుంటున్నామని అయన తెలిపారు. కులమతాలకు అతీతంగా సమాజం కోసంకృషి చేసిన మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యతని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారి భద్రతలో జిల్లాను నెం.1గా నిలబెడదాం..కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 13. జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించి రహదారి భద్రతలో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1 స్థానంలో నిలబెట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో రహదారి ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, హిట్ అండ్ రన్ స్కీమ్ అమలు, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. గతేడాది 1,105 రహదారి ప్రమాదాలు జరగ్గా 373 మరణాలు సంభవించాయని, 967 మంది క్షతగాత్రులయ్యారని అధికారులు వివరించారు. ఈ ఏడాది మొదటి రెండు నెలల్లో 171 ప్రమాదాలు జరగ్గా.. 58 మరణాలు నమోదయ్యాయని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీ ఇతర భాగస్వామ్య పక్షాలు పటిష్ట సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. 38 శాతం ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని.. ఈ నేపథ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో పోలీసు, రవాణా శాఖలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. 2025లో నోటిఫై చేసిన 123 బ్లాక్‌స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. ఎన్‌హెచ్-16లో 20, ఎన్‌హెచ్-65లో 38, ఎన్‌హెచ్-30లో 10 బ్లాక్ స్పాట్‌లున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి మున్ముందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ట్రాఫిక్ డేటా సమగ్ర విశ్లేషణతో కార్యాచరణ: సీపీ ఎస్‌వీ రాజశేఖర బాబు.. జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైమ్ డేటాను విశ్లేషిస్తున్నామని.. ఆ ఫలితాల ఆధారంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామన్నారు. ప్రయాణికుల భద్రత ప్రధానంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారుల వెంబడి ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిస్టమాటిక్ పార్కింగ్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ రాజశేఖరబాబు వెల్లడించారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డీటీసీ) ఎం.పురేంద్ర, డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, ఎంవీఐలు ఎంవీఎన్ రాజు, మొహమ్మద్ అలీ, పూర్ణిమ, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు....

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు.... ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ....



పెన్ పవర్, విజయవాడ, మార్చి, 13. ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఈవో ఎల్.చంద్రకళతో కలిసి కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 13,909 మంది బాలురు, 13,451 మంది బాలికలు మొత్తం 27,360 మంది విద్యార్థులకు 149 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని.. విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి డిజిటల్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొని రాకూడదన్నారు. పరీక్షా కేంద్రాలను నో మొబైల్ జోన్లుగా ప్రకటించడం జరిగిందని.. 144 సెక్షన్ అమలుచేయనున్నట్లు పేర్కొన్నారు. వెయ్యి మీటర్లలోపు జిరాక్సు షాపులు తెరిచి ఉండకూడదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చున్నారు. ఎన్నడూ లేని విధంగా గౌరవ సీఎం, గౌరవ విద్యాశాఖ మంత్రివర్యుల దార్శనికతకు అనుగుణంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుచేసి విద్యార్థులను పూర్తిస్థాయిలో పరీక్షలకు సన్నద్ధం చేశామని.. పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లక్ష్మీశ తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ (9154970454) నంబరుకు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

అత్యంత పారదర్శకంగా పరీక్షల నిర్వహణ: డీఈవో ఎల్.చంద్రకళ

పదో తరగతి పరీక్షలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడం జరుగుతుందని.. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్, విద్యుత్ వసతి, మంచినీరు, ఇతర అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. హాల్ టిక్కెట్‌లో పొందుపరిచిన సూచనలు పాటిస్తూ విద్యార్థులు సజావుగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబరును ఆన్సర్ స్క్రిప్ట్ లేదా ఓఎంఆర్ షీట్‌పై ఎక్కడా రాయకూడదని సూచించారు. 300 మంది సిబ్బందిని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థుల సబ్జెక్టు నైపుణ్యాలను పూర్తిస్థాయిలో మెరుగుపరిచి, పరీక్షలకు సన్నద్ధం చేసినట్లు డీఈవో ఎల్.చంద్రకళ తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న (సీడబ్ల్యూఎస్ఎన్) 193 మంది విద్యార్థులకు స్క్రైబ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీరికి గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు....

# గిరిజన తండాల అభివృద్ధికి అటవీశాఖ అనుమతులివ్వండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు చేరాలంటే అటవీశాఖ అనుమతులు వేగంగా అందించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అటవీశాఖ అనుమతులు, వివిధ శాఖల అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా పీఎం జన్ మన్, జల జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ వంటి పథకాల అమలులో ఎటువంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అటవీశాఖ పరిధిలో ఉన్న పాత విద్యుత్తు లైన్ల పునరుద్ధరణ, దేవాదాయ శాఖ పరిధిలోని రోడ్ల నిర్మాణం, టూరిజం అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ, రెవెన్యూ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలోని గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీటికి జతచేసి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన క్లియరెన్స్‌లను ఆయా శాఖల అధికారులు ఒకరినొకరు సంప్రదించుకుంటూ, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి (డి ఎఫ్ ఓ) కృష్ణప్రియ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయతీ రాజ్, ఏపీ సీపీడీసీఎల్, ఆర్ అండ్ బి, పీహెచ్ విభాగాల ఎస్.ఈలు, ఈ.ఈలు, రాష్ట్ర దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా టూరిజం ఆఫీసర్, కోటప్పకొండ, ధైదా, కొండవీడు, దేవవరప్పాడు దేవాలయాల కార్యనిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కాకాని ఆశయ సాధన సమితి చలివేంద్రం ఏర్పాటు...కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...



పెన్ పవర్, విజయవాడ, మార్చి, 13. వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సందర్శకులకు చల్లని మజ్జిగ అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం .లక్ష్మీనరసింహం, కాకాని ఆశయ సాధన సమితి ఛైర్మన్ డా. తరుణ్ కాకాని తదితరులతో శుక్రవారం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4లో భాగంగా ఇప్పటికే కాకాని ఆశయ సాధన సమితి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వేసవి కాలంలో కలెక్టరేట్ సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే భావంతో ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు....

# ప్రజల సమస్యల నివారణే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఆనందబాబు.



భట్టిప్రోలు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: సమాజంలోని ప్రజల సమస్యలను పరిష్కరించటవే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల నుండి విచ్చేసిన వారు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అందించాలని తెలిపారు.ఈ మేరకు పలువురు పలు సమస్యలపై దరఖాస్తులను ఎమ్మెల్యేకు అందించారు.వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజా దర్బారులో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గతంలో ప్రజల వద్దకు పాలన, జన్మభూమి వంటి కార్యక్రమాలను నిర్వహించారని, అదేవిధంగా నేడు మీకోసం ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం ప్రతి మండలంలో నిర్వహించి అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు.అధికారులు ప్రజలు ఇచ్చిన అర్జీలపై అలసత్వం వహించక తిరిగి ఆ సమస్య దరఖాస్తు రూపంలో తనకు అందకూడదని ఆయన తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మన మహిళ – మన ఆత్మగౌరవం కార్యక్రమం

## పారిశుధ్య మహిళా కార్మికులకు చీరల పంపిణీ





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి13: పల్నాడు జిల్లా నరసరావుపేటలో సమాజానికి సేవలందిస్తూ గ్రామాలు, పట్టణ వీధులు, కాలువలను శుభ్రంగా ఉ ంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ గురువారం సాయంత్రం బీజేపీ పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేకం మధుబాబు ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పసతల సురేష్, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ సూచనల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన మహిళ – మన ఆత్మగౌరవంఎకార్యక్రమం స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత్ మాతాకీ జై అంటూ ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు మహిళా శానిటరి ఇన్స్పెక్టర్ రమాదేవి ని మరియు పారిశుధ్య కార్మికులను పూలతో సన్మానించి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. పారిశుధ్య మహిళా కార్మికులు 140 మందికి చీరలు పంపిణీ చేసి, స్వచ్ఛభారత్ మెమొంటో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మహిళలను గౌరవిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించి మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, వానలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని వారు తెలిపారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలి, ఆ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న కార్మికులు నిజమైన సేవకులని ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య మహిళా కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటూ సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలబడి సమాజ సేవ చేశారని ఆయన గుర్తుచేశారు. వారి కష్టాన్ని గుర్తించి చిన్నపాటి గౌరవ సూచకంగా చీరలను అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తాము అండగా ఉంటామని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా మోర్చా అధ్యక్షులు మేకం మధుబాబు మాట్లాడుతూ స్థానికంగా పారిశుద్ధ్య సేవలందిస్తున్న మహిళా కార్మికులు సేవలను గుర్తిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఎండ, వాన తేడా లేకుండా ప్రతిరోజు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశికుమార్, జాతీయ కౌన్సిల్ మెంబర్ వల్లెపు కృపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరంకుశం శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏనుముల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు గోడవర్తి సుజాత, జిల్లా కార్యదర్శి కలవకుంట జాన్ బాబు, ముట్లూరి భాస్కరరావు మంద రామారావు, నేలపాటి జయకుమార్, వెంకట్, మేకం నిర్మల, శానిటైజర్ ఇన్స్పెక్టర్ పి రమాదేవి, సెక్రెటరీ విజయ్, మేస్త్రి దానియేలు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# లాలాపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి నిధుల కేటాయింపు...ఎమ్మెల్యే నసీర్..

పెన్ పవర్, గుంటూరు, మార్చి, 13. లాలాపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ చేసిన కృషి ఫలించింది. ఆలయ నిర్మాణానికి 2 కోట్ల రూపాయల నిధులు అవసరమని ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ మేరకు సీఎస్ఎఫ్ నిధులు రూ.,1.33 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో గుంటూరు నగరంలోని పద్మావతి హాస్పిటల్స్ వైద్యులు వీరంగంధం వెంకట సుబ్బారావు రూ.57 లక్షల విలువైన చెక్కులు ఎమ్మెల్యే నసీర్కు శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణానికి దాతల కృషి అభినందనీయమని చెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆలయాల విధ్వంసానికి పూనుకున్నారని ఎమ్మెల్యే నసీర్ విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూల తయారీలో కల్తీలాంటి మహాపచారానికి వైసీపీ నేతలు పాల్పడ్డారని మండిపడ్డారు. ప్రభుత్వంలో అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆలయాల పవిత్రతను కాపాడేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 9 వేలకుపైగా ఆలయాల అభివృద్ధికి సుమారు 772 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. 361 ఆలయాల



పునర్నిర్మాణానికి 500 కోట్లు మంజూరు వేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 5,523 చిన్న దేవాలయాలకు నెలకు 10 వేల చొప్పున ధూపదీప నైవేద్యాల కోసం అందిస్తున్నట్లు చెప్పారు..

# జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు వినియోగదారులు

## ఆందోళన చెందనవసరం లేదు...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 13. జిల్లాలో వంట గ్యాస్‌కు కొరత లేదని.. బాట్లింగ్, సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నించినా, బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్‌డీవోలు, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) బాట్లింగ్ ప్లాంటును ఆకస్మికంగా సందర్శించారు. ప్లాంటు అధికారులతో సమావేశం నిర్వహించి ప్లాంటు కార్యకలాపాలను, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో అవసరానికి సరిపడా ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని, సరఫరా ప్రక్రియ కూడా సజావుగా కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో వంట గ్యాస్ కొరత ఉన్నట్లు కొన్ని అపోహలు వ్యాప్తి చెందుతున్నాయని, అలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గ్యాస్ సరఫరా విషయంలో ప్రస్తుతానికి ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, సరఫరా సంస్థలు వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మనదగ్గర ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మూడు బాట్లింగ్ ప్లాంటులు ఉన్నాయని.. రోజుకు లక్షల్లో బాట్లింగ్ చేసే సామర్థ్యం వీటికి ఉందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో రోజుకు 16 వేల సిలిండర్లు అవసరం కాగా.. ఏ సమయంలోనైనా దాదాపు 25,500 సిలిండర్లు సిద్ధంగా ఉంటాయని వివరించారు.

అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఉంటే ముందే తెలియజేస్తామని తెలిపారు. బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏజెన్సీలు కూడా అనవసరంగా ఎవరినీ ఆందోళనకు గురిచేయొద్దని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే క్రిమినల్ కేసులు కూడా పెట్టేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఉ ంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9154970454కు కాల్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు తదితరులు ఉన్నారు...

# నూజివీడు క్యాంపస్ ఇన్ చార్జ్ డైరెక్టరుగా ఆచార్య ఎస్.ఎస్.ఎస్.వి. గోపాలరాజు


నూజివీడు టౌన్ :పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: ఆర్జీయూకేటీ నూతన ఇన్ చార్జ్ డైరెక్టరుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య ఎస్.ఎస్.ఎస్.వీ.గోపాలరాజు నియమితులయ్యారు. ఇప్పటివరకు డైరెక్టరుగా పనిచేసిన ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టరుగా నియమించబడిన నేపథ్యంలో ఆచార్య గోపాలరాజు ఈ బాధ్యతలు స్వీకరించారు. వీరు గతంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రారుగా సేవలందించారు. గతంలో నూజివీడు క్యాంపస్ డైరెక్టరుగా రెండుసార్లు వ్యవహరించారు. పరిపాలనాధికారిగా, ఆర్జీయూకేటీ అడ్మిషన్స్ కన్వీనరుగా బాధ్యతలు నిర్వహించారు. జె.ఎన్.టి.యు. కాకినాడ అకడమిక్ కౌన్సిల్ మెంబరుగా సేవలందించారు. కృష్ణా యూనివర్శిటీ బిల్డింగ్ కమిటీ మెంబరుగా యూజీసి వారిచే నామినేట్ చేయబడ్డారు. నూజివీడు క్యాంపస్ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ శాఖాధిపతిగా కూడా వీరు బాధ్యతలు అందించారు. ఈ సందర్భంగా పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా సాదు చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్, డీ.ఎస్.డబ్ల్యూ డా. రాజేష్, డా. దుర్గాభవాని ఆచార్య గోపారాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు.

# ప్రజల సమస్యల నివారణే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 13: సమాజంలోని ప్రజల సమస్యలను పరిష్కరించటవే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే ఆనందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల నుండి విచ్చేసిన వారు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అందించాలని తెలిపారు.ఈ మేరకు పలువురు పలు సమస్యలపై దరఖాస్తులను ఎమ్మెల్యేకు అందించారు.వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజా దర్బారులో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయన తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గతంలో ప్రజల వద్దకు పాలన, జన్మభూమి వంటి కార్యక్రమాలను నిర్వహించారని, అదేవిధంగా నేడు మీకోసం ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం ప్రతి మండలంలో నిర్వహించి అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమన్నారు.అధికారులు ప్రజలు ఇచ్చిన అర్జీలపై అలసత్వం వహించక తిరిగి ఆ సమస్య దరఖాస్తు రూపంలో తనకు అందకూడదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, భట్టిప్రోలు పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రమేష్,జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరీ,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వాకా శేషుబాబు,వై కరుణ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,తహ సిల్దార్ ఎం శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ అనగానీ శాంతలక్ష్మి, ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ - చంద్రబాబుల డబుల్ ఇంజన్ పాలనతోనే రైతులకు స్వర్ణయుగం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 13:బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ' మూడవ విడత నిధుల విడుదల కార్యక్రమం పండుగలా సాగింది. బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తో కలిసి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో నిర్వహించిన లైవ్ కార్యక్రమాలను రైతులతో కలిసి ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ వీక్షించారు. అనంతరం బాపట్ల నియోజకవర్గంలోని మొత్తం 18,385 మంది లబ్ధిదారులైన రైతులకు గాను రూ. 10,32,00,000 (పది కోట్ల ముప్పై రెండు లక్షల రూపాయల) విలువైన భారీ చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు. సభకు చేరుకునే ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నేరుగా పొలాల్లోకి వెళ్లి రైతులతో మమేకమయ్యారు. మండుటెండలో రైతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. "రైతు కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సాగునీటి సౌకర్యం నుండి మద్దతు ధర వరకు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం" అని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రపంచ వేదికపై భారతదేశ సత్తాను చాటుతున్న ప్రధాని మోదీ దార్శనికత, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు అనుభవం కలిసిన ఈ కూటమి ప్రభుత్వం రైతు




పక్షపాత ప్రభుత్వం" అని కొనియాడారు. అన్నదాతకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ నిధులకు తోడుగా, రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా అదనపు సాయం అందించడం దేశంలోనే గొప్ప సంస్కరణ అని ఎమ్మెల్యే అభివర్ణించారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు పడిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి పైసా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకే చేరుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతి రావు, బీజేపి బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు మరియు నియోజకవర్గ రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేసేందుకే ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చ్ 13: రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది జీవనం సాగిస్తున్నారని, అటువంటి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయటానికి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏడు లక్షల రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించడం జరిగిందని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రూ 14, 000లు రైతులకు అందించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన తర్వాత రైతులను గురించి పట్టించుకున్న ప్రభుత్వ నేతలే లేరని ఆయన విమర్శించారు.కానీ ప్రస్తుతం నిధులు అందించడమే కాక విత్తనాలు ఎరువులు, పురుగుమందులు సకాలంలో రైతులు అందించడంతో, సస్యశ్యామలంగా పంటను పండించడం జరుగుతున్నదన్నారు. పంటలు దిగుబడిని కూడా సకాలంలో అమ్ముకునేందుకు యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని మిల్లుకు చేర్చిన వెంటనే డబ్బులను రెండవ రోజున జమ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మూడు విడుదలగా 6000 రూపాయలను జమ చేస్తున్నదని మొత్తం కలిపి రూ 20 వేలను రైతుకు వార్షికగా అందించడం జరుగుతుందని ఆనందబాబు పేర్కొన్నారు. అటువంటి నాయకత్వానికి ప్రజలందరూ సహకారం అందించి రానున్న రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా మినుములు అపరాలు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా



కలెక్టర్ వినోద్ కుమార్ ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు. మరో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించడంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆయన తెలిపారు.రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని ఆయన పేర్కొన్నారు. జొన్న ,మొక్కజొన్న పంటను కోసిన తర్వాత అవశేషాలను తగుల పెట్టకుండా భూమిలో కలయిదున్నాలని తద్వారా భూమి సారవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.భూమి సారవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి అధిక దిగుబడులు పొందాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ రావు, రేపల్లె ఆర్డీవో పి గ్లోరియా,భట్టిప్రోలు మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు వాకా శేషుబాబు,పలువురు జిల్లా సాయి,మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మూడవ విడతలో 1,60,441 మంది రైతులకు రూ.91.35 కోట్లు

రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నదే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశం
రైతులు ప్రకృతి వ్యవసాయ చేయాలి
రైతులు పామ్ ఆయిల్ తోటలు,ఉద్యాన పంటలు వేసుకోవాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్
అన్నదాత సుఖీభవ,పి యం కిషన్ పథకం ద్వారా సాగు చేసిన ప్రతి రైతుకు రూ. 20 వేలు
గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం లో రైతులకు మంచి జరుగుతుంది
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం :ఎమ్మెల్యే నక్క ఆనందబాబు







పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 13: బట్టి ప్రోలు,మార్చి 13 : రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బట్టి ప్రోలు మండలం, రైతు సేవ కేంద్రం నందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు అధ్యక్షతన నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రైతులకు మూడో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల తలసరి ఆదాయం పెంచడమే ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని తెలిపారు.వ్యవసాయ చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు,రాష్ట్ర ప్రభుత్వము రూ.14 వేలు రైతుల బ్యాంక్ ఖాతాల కు జమచేస్తుందని తెలిపారు.స్వర్ణ సచివాలయంలో రైతులు బ్యాంక్ ఖాతాకు ఫోన్ నంబర్,ఆధార్ నెం బరకు లింక్ చేసుకోవాలని రైతులకు చూచించారు. రైతులు ఈ ప్రాంతంలో పామ్ ఆయిల్,ఉద్యాన పంటలు వేసుకోవాలని చూచించారు. రైతులు వరి పంట తర్వాత జొన్న వేస్తున్నారని దీనికి యూరియా ను ఎక్కువుగా వాడుతున్నారని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి అలవాటు చేసుకోవాలని చూచించారు. స్వర్ణ బాపట్ల అనే వైబ్ సైట్ లో మహిళ రైతులు సంఘంలో మన జిల్లా లో మండలాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటల ను విజయగాథలు సమాచార శాఖ ద్వారా సోషియల్ మీడియా ద్వారా ప్రచురించడం జరుగుతుందన్నారు. రైతులకు అదనపు ఆదాయం వచ్చే విదంగా ప్రభుత్వం రైతులకు సహకారాలు అందిస్తుందని తెలిపారు.రాబోయే కాలం లో మహా నగరం అమరావతికి ఈ ప్రాంతం రైతులు పండించిన పంటలు పంపడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందరూ సెల్ ఫోన్స్ వాడుతున్నారని అవగాహన పెంచుకోవాలన్నారు. రైతులందరు లక్షాది కారులు కలవని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము వచ్చి 20 నెలలు అవుతుందని తెలిపారు. ఎన్నికల కు ముందు సూపర్ సిక్స్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు బ్యాంక్ ఖాతాలకు రూ.20 వేలు జమచేయడం జరిగిందని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే తున్నా రైతున్న సుఖంగా ఉండాలన్నదే,రైతులకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ రాష్ట్రంలో వ్యవసాయం ముఖ్య మైనదని, ఇప్పుడే రాష్ట్రంలో పరిశ్రమల రంగం అభివృద్ధి చెందుతున్నదన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యంన్నారు. సాగు చేసిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా ఇప్పటికే మూడు విడతల్లో రూ.14 వేల రూపాయలు అందజేయడం జరిగిందని,మిగిలిన రూ. 6 వేలు ను మూడో విడుదల చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లి ఆదాయాన్ని పెంచుకోవాలని రైతులకు సూచించారు. 90 శాతం రాయితీతో బిందు సేద్య పరికరాలను రైతులు అందించడం జరుగుతుందన్నారు.రాయితీ పై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.రైతులు వ్యవసాయ పొలాల్లో సోలార్ ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగానే రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులు బ్యాంక్ ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ గురించి పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నీటి సంఘాలు ఏర్పాటు చేసి నీటి కాల్వలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు భూ సారా పరీక్షలు చేయించుకొని ప్రకృతి వ్యవసాయం చేసుకొని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందాలని రైతులకు చూచించారు.వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందన్నారు.. అనంతరం జిల్లాకు సంబంధించి 1,60,441 మందికి సంబంధించి రూ.91.35 కోట్ల మెగా చెక్కును,ఎమ్మెల్యే తో కలసి జిల్లా కలెక్టర్ రైతులకు అందజేశారు. రైతు సేవ కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను మరియు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, బట్టి ప్రోలు మండల కేంద్రం నందు మొక్క జొన్న,జొన్న పంటను పరిశీలించి అక్కడ ఉన్న రైతుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఏ పంటలు వేస్తారు ,వేసిన పంటలకు మద్దతు ధర వస్తుందని రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జొన్నలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కనీసం జొన్నకు మద్దతు ధర రూ.24 వందల ప్రకటిస్తే రైతులకు గిట్టుబాటు గా ఉంటుందని రైతులు కలెక్టర్ కు చూచించారు.లంక గ్రామాలలో వరదల ప్రభావంతో భూ సమస్యలు వస్తున్నాయని వాటిని పరిశీలించి పరిష్కరం చేయాలని రైతులు కలెక్టర్ గారికి చూచించారు. అన్న దాత సుఖీభవ పి యం కిషన్ పథకం ద్వారా మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో భాగంగా మినుముల / పెసలు ప్రభుత్వం ద్వారా కొనిగొలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు తో కలసి ప్రారంభించారు. జిల్లా లో 24 రైతు సేవ కేంద్రాల ద్వారా మినుములు / పెసలు కొనుగోలు చేయడం జరుగుతుందని. మినుములు క్వింటాల్ మద్దతు ధర రూ.8700, పెసలు మద్దతు ధర రూ.8768 రైతులకు ఇవ్వడం జరిగుతుందని, రైతులు అందరు ప్రభుత్వ ద్వారా రైతు సేవ కేంద్రాలలో అమ్ముకోవాలని రైతులకు చూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.గ్లోరియా, నియోజకవర్గం ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకర్ రావు.జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల,మార్క్ ఫేడ్ డియం.కరుణశ్రీ, పశు సంవర్ధ శాఖ,జెడి వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్పర్సన్,జడ్పీ టి సి, మండల తహశీల్దార్, ఎంపిడిఓ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 13: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కవయిత్రి మొల్లమ్మ జయంతి వేడుకలను పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొల్లమ్మ చిత్రపటానికి సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ. షేక్.మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.డిఎస్పి జగదీష్ నాయక్ మాట్లాడుతూ, తెలుగు సాహితీ వనంలో సామాన్య కుమ్మరి కుటుంబంలో జన్మించి అసామాన్య కీర్తిని గడించిన ఆతుకూరి మొల్లమాంబ జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని గోపవరం గ్రామంలో కేసన శెట్టి దంపతులకు జన్మించిన మొల్లమ్మ ఎంతో స్వతంత్ర భావాలతో పెరిగారన్నారు. 16వ శతాబ్దంలో మహిళలకు విద్య, సాహిత్యం అంత సులభం కాని రోజుల్లోనే, తన కవితా శక్తితో శ్రీకృష్ణదేవరాయల వంటి మహారాజుల ఆస్థానంలోనే ప్రశంసలు పొందడం ఆమె పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. మొల్లమ్మ రాసిన 'మొల్ల రామాయణం' తెలుగు సాహిత్యంలో ఒక విప్లవమని అభివర్ణించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అత్యంత సరళమైన పదాలతో, రమణీయమైన శైలిలో ఆమె రామాయణాన్ని రచించారన్నారు. వాడుక భాషకు దగ్గరగా ఉండే ఆమె రచనా శైలి అందరి మన్ననలు పొంది ఆదర్శంగా నిలిచిందన్నారు. ఒక చిన్న గ్రామంలో పుట్టి, పరిమిత వనరులతోనే ప్రపంచం మెచ్చే సాహిత్యాన్ని సృష్టించిన మొల్లమ్మ జీవితం నేటి యువతకు, ముఖ్యంగా మహిళలకు గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. లక్ష్యం పట్ల అంకితభావం, అకుంఠిత దీక్ష ఉంటే ఎలాంటి అడ్డంకులనైనా అధిగమించి విజయం సాధించవచ్చని ఆమె నిరూపించారని డిఎస్పి గుర్తు చేశారు. ఇంతటి మహోన్నత కవయిత్రి జయంతి సందర్భంగా ఆమెకు వినమ్ర పూర్వక నివాళులు అర్పించారు.

# జర్నలిస్ట్ లకు త్వరలో శుభవార్త చెప్తాం.. సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి..

పెన్ పవర్, విజయవాడ, మార్చి, 13. జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి తెలిపారు... జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్ధ సారధి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శుభవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం,20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే ఇది విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# చేబ్రోలులో అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ 3వ విడత నిధుల విడుదల కార్యక్రమం





చేబ్రోలు: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: చేబ్రోలు మండల వ్యవసాయ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ 3వ విడత నిధుల విడుదల కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యములో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి ప్రియదర్శిని మాట్లాడుతూ చేబ్రోలు మండలానికి చెందిన 8,276 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ. 4.42 కోట్లు నేరుగా జమయ్యాయని తెలిపారు.ఉగాది పండుగ సందర్భంగా ఈ నిధులు రైతులకు అందడం ఆనందదాయకమని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై సంతోషం వ్యక్తం చేశారు. రైతులు కూడా తమకు అందిన ఆర్థిక సహాయం వ్యవసాయ కార్యకలాపాలకు ఎంతో ఉపయుక్తమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు,మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మీ నారాయణ,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చందు శ్రీరాములు,నియోజకవర్గ రైతు సంఘం అధికార ప్రతినిధి కొసరాజు బసంత్,నీటి సంఘాల డీసి ప్రెసిడెంట్ దేవరపల్లి పవన్ కుమార్ గారు,వేజండ్ల పిఎసిఎస్ చైర్మన్ షేక్ రియాజ్ అలీ,గ్రామ పార్టీ అధ్యక్షులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి భూమి పూజ



తుళ్లూరు (గుంటూరు) : పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: రాజధాని అమరావతిలోని నేలపాడు వద్ద నూతన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణానికి అధికారులు భూమి పూజ చేశారు. 0.50 సెంట్లలో రూ 255 లక్షల 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించే భవనానికి రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ పి వెంకటరమణ శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రెండు ఫ్లోర్లలో 4,892 చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం సెక్రెటేరియేట్ దగ్గర ఒక ఫైర్ ఇంజన్ ఉండగా హైకోర్టు దగ్గర తాత్కాలికంగా ఒక వాహనం ఉందని చెప్పారు.

# నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట పెన్ పవర్ మార్చి13: స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు పురపాలక సంఘ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం వారికి స్వయంగా ఇఫ్తార్ విందును వడ్డించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గం మత సామరస్యానికి నిలయమని, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో పండుగలను జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత అని కొనియాడారు. క్రమశిక్షణ, దాతృత్వం, భక్తికి రంజాన్ మాసం నిలువుటద్దమని, పవిత్ర ఉపవాస దీక్షలు మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఇతర పురపాలక సంఘ అధికారులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు మరియు మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మరియు ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ హాయంలో చింతలూరు నూకాలమ్మ ఆలయ అభివృద్ధి వేగవంతం.



ఆలమూరు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 13: ఉభయగోదావరి జిల్లాలో అత్యంత ప్రముఖమైన చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. శుక్రవారం దేవస్థానంలో నూతనంగా నిర్మించిన రాజగోపురాలు, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, దేవస్థాన ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళి మోహన్, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కేజే ప్రకాష్ బాబు తదితరులతో కలిసి పాల్గొన్నారు. మొదటగా దాతల సహకారంతో రూ.80 లక్షల నిధులతో నిర్మించిన తూర్పు, పడమర రాజగోపురాలను, రూ.5లక్షల దేవస్థానం నిధులతో నిర్మించిన 5 షెడ్లను, రూ.9 లక్షల దేవస్థానం నిధులతో కొనుగోలు చేసిన జనరేటర్ ను, రూ.24 లక్షలతో స్వచ్ఛ భారత్ స్కీము ద్వారా నిర్మించిన 24 టాయిలెట్స్ ను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. అనంతరం సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలూరు నూకాలమ్మ ఆలయంలో దేవస్థానం నిధులు, దాతల సహకారంతో గత రెండేళ్లలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాతల సేవలను కొనియాడారు. ఈ మధ్య ఆలయంలో నూతనంగా తీసుకుని వచ్చిన నెల రోజులు పాటల ద్వారా రూ.70 లక్షల వరకూ ఆదాయం దేవస్థానానికి లభించిందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా భక్తులకు క్యూలైన్లు, త్రాగునీటి ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో శ్రద్ధ చూపించాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దర్శనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.అనంతరం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించరు,రచయిత సూర్య ఆకుల అమ్మవారిపై రచించి, వీడియో గా రూపొందించిన గీతాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.